# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

గురువారం | 30 | జనవరి | 2025        పేజీలు: 4



## 1/70 చట్టంపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలు సరికావు

అరకు నియోజకవర్గం జనవరి 29 మనం న్యూస్: గిరిజనుల మనోభావాలు కించపరిచేలా చేసిన వ్యాఖ్యలపై తక్షణమే గిరిజనులకు క్షమాపణ చెప్పాలి. కూటమి పార్టీ ల గిరిజన నాయకులు తక్షణమే స్పందించాలి. –పాచి పెంట చిన్నస్వామి

(వార్త మెయిన్ లో..)



## నేడు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మాంసం దుకాణాలకు సెలవు

2

–జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా ఇ.ఎన్.వి.నరేష్ కుమార్



# పరిష్కారం దిశగా తొలి అడుగు

## పంచ గ్రామాల భూ సమస్యపై గంటా

సింహాచలం, జనవరి 29 మనం న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం దిశగా తొలి అడుగు పడిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పంచ గ్రామాల్లోని 12,149 కట్టడాలను క్రమబద్ధీకరించి, బదులుగా అదే విలువైన ప్రభుత్వ భూములను దేవస్థానానికి బదలాయిస్తున్నామన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని దేవస్థానం అనువంశిక ధర్మకర్త పి.అశోక్ గజపతి రాజు కూడా ఈ ప్రతిపాదనకు అంగీకారం తెలిపారన్నారు. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే ఒక కొలిక్కి తెచ్చామని, పని చేసే ప్రభుత్వానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.



## డిఆర్ఎం ఆఫీస్ ఎదుట నిరసన కార్యక్రమం

విశాఖపట్నం, జనవరి 29 మనం న్యూస్ : డిఆర్ఎం ఆఫీస్ ఎదుట లోకో పైలట్ ప్లే కారడ్స్ తో నిరసన కార్యక్రమం చేపట్టారు. లోకో పైలట్స్, అసిస్టెంట్ లోకో పైలట్స్, ట్రెయిన్ మేనేజర్లు, సంయుక్త మౌన నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సాధన నాయకులు ఆర్ వి ఎస్ ఎస్ రావు మాట్లాడుతూ గత 2 ఏళ్లు గా మినియము గ్యారెంటెడ్ కిలోమీటర్స్ కోసం మా పోరాటమని పేర్కొన్నారు. మైలేజ్ కారణంగా ఉద్యోగులు కు వచ్చే అల్వెన్స్ నష్టపోతున్నామని తెలిపారు. సమయ పాలన అనుగుణంగా గతము లో ఇచ్చిన విధము గా అల్వేన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మినిమం గ్యారెంటీ కిలో మీటర్లు గా డ్యూటీ ఎక్కిన నుండి 120కిమీ గా ఆల్వేన్స్ ఇవ్వాలని కోరారు. డిమాండ్ తీరే వరకు నిరసన ప్రతి రోజూ నిర్వహిస్తామని తెలిపారు డిఆర్ఎమ్ సానుకూలం గా స్పందించకుంటే విధులు బహిష్కరిస్తామని పేర్కొన్నారు.

పర్యావరణ దినోత్సవాల క్యాలెండర్ అందరికీ అవసరం ఉందని ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ముకుంద అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవాలను ప్రతి విద్యా సంస్థలో నిర్వహించాలని తెలిపారు.

(వార్త మెయిన్ లో..)





## భగీరథ ప్రయత్నంగా ఇప్పటికీ కీర్తిస్తాము

చాగంటి కోటేశ్వరరావు

మధురవాడ జనవరి 29 మనం న్యూస్ : పెద్దలపట్ల తారతమ్య మెరుగక అత్యుత్సాహముతో ప్రవర్తించటము అత్యంత ప్రమాదకర మని, మహానుభావుడైన కపిల మహర్షి పట్ల అటువంటి అత్యుత్సాహ ముతో ప్రవర్తించటం వలనే సగరులందరూ బూడిద కుప్పలు అయిపోయారని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డా. చాగంటి కోటేశ్వరరావు ప్రవచించారు.

(వార్త మెయిన్ లో..)





## నేడు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మాంసం దుకాణాలకు సెలవు

### జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా ఇ.ఎస్.వి.నరేష్ కుమార్

విశాఖపట్నం జనవరి 29 మనం న్యూస్: జనవరి 30 గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోగల జంతువధ, మాంస విక్రయములను నిషేధం ఉన్నందున జంతువధశాలలు, మటన్, చికెన్, చేపలు, మొదలైన మాంసాహారపు దుకాణాలకు సెలవు ప్రకటించడమైనదని హోటళ్ళు, రెస్టారెంట్లలో ఎటువంటి మాంసాహారాలను వినియోగించరాదని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాఇ.ఎస్.వి.నరేష్ కుమార్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ డాక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జనవరి 30వ తేదీన గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జివిఎంసి పరిధిలో మటన్, చికెన్, చేపలు మొదలైన మాంసాహార అమ్మకాలు నిషేధించినందున శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శులు, శానిటరీ మేస్త్రీలు వారి సచివాలయం పరిధిలో గల మాంసం, చేపలు విక్రయ శాలలను మూసి వేయవలసినదిగా ఆదేశించామని తెలిపారు. కావున బహిరంగంగా మాంసం విక్రయదారులు మాంసాన్ని విక్రయించరాదని అందుకు విరుద్ధంగా అతిక్రమంచి దుకాణాలు తెరిచినా, మాంసాన్ని అమ్మిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం తో పాటు అపరాధ రుసుము వసూలు చేయడం జరుగుతుందని ప్రధాన వైద్యాధికారి హెచ్చరించారు.

## లోగిలి మొరిగూడ గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు



డుంబ్రిగూడ జనవరి 29 మనం న్యూస్: లోగిలి మొర్రిగూడ గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పశువులు, మేకలు, గొర్రెలకు నాటు కోళ్లకు బుధవారం ఉచితంగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవలకు పశువులకు నట్టల నివారణ మందులతో పాటు గర్భశోక నివారణ చికిత్సలు అందించారు. ఈ శిబిరంలో స్థానిక సర్పంచ్ పి .సునీత పాల్గొని రైతులకు ఉద్దేశించి మాట్లాడుతూ పాడి పశువులకు వస్తున్న వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గశుభ మాజీ సర్పంచ్ పి. .సురేష్ కుమార్, వార్డు సభ్యులు సత్యనారాయణ, వెటర్నరీ అసిస్టెంట్ అప్పారావు, సోవా పంచాయితీ వెటర్నరీ అసిస్టెంట్ ఎస్. సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో మూగజీవాల కన్నీటి కథ

### గ్రామాల్లో పదుల సంఖ్యలో పశువుల మృతి

చింతూరు, మనం న్యూస్ జనవరి 29: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని కొండపల్లి, పెద్ద సీతనపల్లి, బొడ్రాయి గూడెం గ్రామాల్లో వింత వ్యాధులతో పదుల సంఖ్యలో పశువులు, మేకలు, కోళ్లు మృతి చెందడం ఆ గ్రామాల ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఈ ఘటన పట్ల పశువుల యజమానులు, గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు, సుమారుగా ఒక పశువు 35,000 వేలు రూపాయలు విలువ చేసే ఒక్కొక్క పశువు మరణించడం పట్ల గ్రామస్తులందరూ ఒకింత దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు




### పదుల సంఖ్యలో పాడి పశువులు, మేకలు, కోళ్లు మృతి – అధికారుల నిర్లక్ష్యం

గత వారం రోజులుగా ఈ గ్రామాల్లో పశువుల మరణాలు జరుగుతున్నా, అధికారుల స్పందన లేకపోవడంతో మూగజీవాల మృతి ఆగడం లేదు. కొండపల్లి గ్రామంలో మూడు రోజుల వ్యవధిలో ఏడు పశువులు మరణించగా, పక్కనే ఉన్న పెద్ద సీతనపల్లి గ్రామంలో ఐదు పశువులు మృత్యువాత పడ్డాయి. గ్రామస్థుల తెలిపిన వివరాలు ప్రకారం, చింతూరు డివిజన్లో పర్మినెంట్ పశువైద్యులు లేకపోవడం, కేవలం వారానికి రెండు రోజులు మాత్రమే ఇంచార్జ్ డాక్టర్ అందుబాటులో ఉండటం ఈ విషాదానికి కారణమని చెబుతున్నారు. మరో అధికారి అయిన (ఏ.డి) నెల్లిపాక చింతూరికి ఇన్చార్జిగా ఉండటం ఎటు చూసినా ఇన్చార్జులు మాత్రమే ఈ ఆసుపత్రిలో పనిచేయటం వ్యాధి బారిన పడిన మూగజవాల సమాచారం అందినా, కొంత అశ్రద్ధ కారణంగా ఈ మన్యంపై వారు చిన్న చూపు చూడటం కారణంగా ఈ మూగజీవాలు మరణానాలకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ మూగజీవుల మరణాలపై విచారణ జరిపి సంబంధిత బాధ్యులను వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పశు యజమానులు కోరుకుంటున్నారు



### వ్యాధి నిర్ధారణ లేక, చికిత్స లేని పరిస్థితి

పశువుల యజమానులు తమ ఆవులు, గేదెలు, మేకలు, కోళ్లు మృత్యువాత పడటాన్ని చూస్తూ తాము నిస్సహాయంగా ఉన్నామని వాపోతున్నారు. శ్యామల ముత్తయ్య మూడు పశువులను కోల్పోయగా, వంజం భద్రయ్య ఒక పశువును, వంజం ముత్తయ్య మరో మూడు పశువులను కోల్పోయారు. పెద్ద శీతలపల్లికి చెందిన మడివి కన్నయ్య ఒక పశువును, వంజం సుబ్బయ్య రెండు పశువులను, సోడి వీరయ్య ఒక పశువును కోల్పోయారు. ఈ విధంగా ప్రతి గ్రామంలోనూ పశువుల మరణాలు సంభవిస్తుండటం ఆందోళనకరం. ఇప్పటికైనా ఉన్నత స్థాయి కమిటీని వేసి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి సకాలంలో పశువులను రక్షించాలని జంతు ప్రేమికులు మానవతావాదులు, పశువుల యజమానులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు.

### పశువుల వైద్యశాలలో డాక్టర్ లేమి – ప్రధాన సమస్య

చింతూరు పశువైద్యశాలలో పర్మినెంట్ డాక్టర్ లేకపోవడం, ఇంచార్జ్ డాక్టర్ వారానికి కేవలం రెండు రోజులు మాత్రమే అందుబాటులో ఉండటం, మిగతా రోజుల్లో మోతుగూడెం, నెల్లిపాక ప్రాంతాలకు వెళ్లిపోవడం ఏడి స్థాయి అధికారి ఉన్న సమస్యలపై పట్టించుకోకపోవడం ఎందుకంటే నెల్లిపాక చింతూరు మండలాలకు ఇన్చార్జిగా ఉండటం ప్రధాన సమస్యగా మారింది. పశు వైద్య అధికారులను ప్రశ్నిస్తే పని ఒత్తిడి కారణం చూపుతూ నిర్లక్ష్య ధోరణితో దాటవేస్తున్నారు. నిత్యం పశువుల మృతులు సంభవిస్తున్నా అధికారుల నుండి ఎటువంటి చర్యలు కనిపించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పర్మినెంట్ డాక్టర్లను పర్మినెంట్ స్టాఫ్ ను చింతూరు సబ్ డివిజన్ పరిధిలోని ప్రధాన నగరమైన చింతూరు పశు వైద్యశాలలో మంచి సిబ్బందిని నియమించాలని పలువురు కోరుకుంటున్నారు

### ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశువుల సంక్షేమం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా, కిందస్థాయి అధికారులు వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదు. అవేర్నెస్ కార్యక్రమాల పేరుతో లక్షలు ఖర్చు లు చేయడమే తప్ప, సమర్థమైన వైద్యం అందించడంలో విఫలమవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, వ్యాధి నిర్ధారణ చేసి, తగిన టీకాలు, మందులు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం మూగజీవాల ప్రాణాలు తీయకూడదని, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని మన్యం ప్రజలు కోరుతున్నారు.

### చింతూరు ఇన్చార్జి డాక్టర్ అవినాష్ వివరణ

మాకు తెలిసిన వెంటనే కొండపల్లి, పెద్ద సీతనపల్లి, బొడ్రాయి గూడెం గ్రామంలో పర్యటించి చనిపోయిన మూగజీవాలకు పోస్టుమార్టం నిర్వహించాము ఆ శాంపిల్స్ను పరీక్షలు జరిపి వ్యాధి నిర్ధారణ చేస్తాము అలాగే గురువారం రోజున క్యాంపు నిర్వహించి వ్యాధి బారిన పడిన పశువులకు ఇంజక్షన్స్ ,టీకాలు అందిస్తామని, చనిపోయిన పశువులకు ఇన్సూరెన్స్ ఉన్నట్లయితే వాటికి కాంపొజిషన్ ఇప్పించే ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.






# నూతనముగా ఎన్నిక కాబడిన పీసా కమిటీ సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్న ఐ టి డి ఏ. పి ఓ. కట్టా సింహాచలం

రంపచోడవరం, జనవరి 29 మనం న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని నూతనముగా ఎన్నిక కాబడిన పీసా కమిటీ సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. బుధవారం పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో ఏజెన్సీలోని 120 పంచాయతీ పరిధిలో గల నూతనముగా ఎన్నిక కాబడిన పీసా కమిటీ ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు, పంచాయతీ సర్పంచులకు పీసా గ్రామ కమిటీ అధికారాలపై, తీర్మానాలపై ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో సర్పంచులు, నూతనముగా ఎన్నిక కాబడిన పీసా కమిటీ సభ్యులైనటువంటి ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒక వారధిగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ పిసా కమిటీ సభ్యులు పీసా చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయుచున్న పథకాలు పిసా చట్టం ద్వారా గ్రామసభ తీర్మానలతో అమలు చేయుటకు పీసా చట్టం సభ్యులందరికీ అవగాహన ఉండే విధంగా మేము ఏర్పాటు చేసిన పుస్తకాలు చదివి పూర్తిగా అవగాహన చేసుకోవాలని ఆయన అన్నారు. మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొంతమేరకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. కొన్ని గిరిజన ప్రాంతాలలో 617 పంచాయతీలలో 37 మండలాల్లో షెడ్యూల్ ప్రాంతముగా కేంద్ర ప్రభుత్వం గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులతో ఎన్నిక కాబడిన పీసా కమిటీ గ్రామ సభలకు ప్రత్యేకమైన అధికారాలు ఉంటాయని ఆయన అన్నారు. పిసా గ్రామసభల పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నవి, ఎంతమంది జనాభా ఉన్నది, ఎంతమంది పురుషులు ఉన్నది, ఎంతమంది మహిళలు ఉన్నది వివరాలని అందుబాటులో పెట్టుకోవాలని ఆయన అన్నారు. పిసా గ్రామసభల పరిధిలో గ్రామాల అభివృద్ధికి అదేవిధంగా మౌలిక సదుపాయాలకు సంబంధించిన తీర్మానాలు గ్రామ సభల ద్వారా పీసా కమిటీ చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని వివిధ గిరిజన తెగలకు సంబంధించిన సంస్కృతిక సాంప్రదాయాలు కాపాడుకునే బాధ్యత సంబంధిత గిరిజన తెగలపై ఉందని ఆయన అన్నారు. సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకునే విధంగా వివిధ తెగలకు సంబంధించిన సమావేశాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నాలుగో తారీఖు నుండి మండల స్థాయిలో సర్పంచులకు, పిసా ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు పిసా చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని వివిధ గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు తీసుకొనుటకు 7 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని గిరిజనులు సంస్కృతిక సాంప్రదాయాలు కాపాడుకుంటూ మీ మీ గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా పీసా గ్రామ కమిటీల ద్వారా తీర్మానాలు చేయాలని ఆమె అన్నారు. పీసా కమిటీ ద్వారా అందరూ కలిసికట్టుగా విద్యా, ఆరోగ్యం, త్రాగునీరు, రహదారులు, మౌలిక సదుపాయాలు తదితర ఏర్పాటుకు గ్రామ సభల ద్వారా తీర్మానాలు చేసుకోవచ్చని ఆమె అన్నారు. ఈ గిరిజన ప్రాంతంలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అదేవిధంగా 1/70 ప్రకారం గిరిజనేతర్లకు భూముల అమ్మ వద్దని ఆమె అన్నారు. ఈ ప్రాంతంలోని గిరిజనుల భూములు గిరిజనులకే దక్కాలని ఆమె అన్నారు. ఏజెన్సీలోని వివిధ గిరిజన తెగలకు అర్హులైన వారికి పూర్తిస్థాయిలో పరిశీలన చేసి పీసా గ్రామ సభల ద్వారా కుల సర్టిఫికెట్లు మంజూరు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. అదేవిధంగా దొంగ సర్టిఫికెట్లకు ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించ వద్దని ఆమె అన్నారు.రాష్ట్ర గిరిజన అడ్వైజర్ పళ్ళ త్రినాధ రావు మాట్లాడుతూ ఏజెన్సీకి 5వ షెడ్యూల్ ఏరియా గా ఆంధ్రప్రదేశ్లోని గిరిజన ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు కొన్ని చట్టాల ద్వారా ప్రత్యేకమైన హక్కులు గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ పీసా చట్టం ద్వారా గిరిజనులకు ఉక్కు కవచముగా గిరిజనులకు గ్రామసభ తీర్మానాలు చేసుకునే విధంగా హక్కులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ట్రైబల్ సప్లై నిధులు గిరిజన ప్రాంత అభివృద్ధికి మాత్రమే ఖర్చు పెట్టాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలోని గిరిజన వనరులు మీ మీ పరిధిలో ఉన్న గిరిజనలకు మాత్రమే దక్కాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలోని మైదాన ప్రాంతం నుండి వచ్చి ఎట్టి పరిస్థితుల్లోనూ వడ్డీ వ్యాపారం చేయరాదని అదేవిధంగా వడ్డీ వ్యాపారం చేయాలంటే సబ్ కలెక్టర్ వారి అనుమతులు తప్పకుండా ఉండాలని ఆయన తెలిపారు. పిసా కమిటీలకు అర్థమయ్యే రీతిలో తెలుగులో బుక్లెట్లు తయారు చేయడం జరిగిందని ప్రతి పీసా కమిటీ సభ్యులు ఈ బుక్లెట్ పూర్తిస్థాయిలో చదివి పూర్తిగా అవగాహనతో ఉండాలని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయుచున్న పథకాలు పీసా గ్రామ సభల ద్వారా మీ మీ గ్రామాలకు సంబంధించిన గిరిజనులకు తెలియజేయాలని ఆయన అన్నారు. మీ మీ గ్రామాలకు సంబంధించిన వివిధ రకాలైన సదుపాయాలకు సంబంధించిన సమస్యలను గ్రామసభల తీర్మానాలతో అధికారులకు సమర్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీ లోను అన్ని మండలాల పరిధిలో గల గ్రామాలు అభివృద్ధి పరచుకునే విధంగా సర్పంచులు, పీసా ఉపాధ్యక్షులు, పిసా కార్యదర్శులు ఎప్పటికప్పుడు చర్చించుకుని గ్రామ సభల ద్వారా తీర్మానాలు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ లోను అన్ని పంచాయతీలు ఒక మోడల్ పంచాయతీలుగా అభివృద్ధి చేసుకునే బాధ్యత నూతనముగా ఎన్నిక కాబడిన పీసా కమిటీ సభ్యులపై ఉందని ఆయన అన్నారు. నూతనముగా ఎన్నిక కాబడిన పీసా కమిటీ సభ్యులు వివిధ రకాలైన తీర్మానాలు చేసేటప్పుడు ఆయా గ్రామాలకు చెందిన గిరిజన ప్రజలకు తెలియపరచాలని ఆయన అన్నారు. ముందుగా పీసా చట్టమునకు సంబంధించిన బుక్లెట్లను ప్రాజెక్ట్ అధికారి వారితో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ జనరల్ డీఎన్వీ రమణ, సబ్ డిఎఫ్ఓ అనూష,ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాసరావు, ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర, పిహెచ్ఓ కే.చిట్టిబాబు, పిఎఓ యల్. రాంబాబు, ఏడిఏ సిహెచ్ కెవి చౌదరి, వ్యవసాయ శాఖ అధికారి కె. లక్ష్మణ్, డిపిఎం అపర్ణ, పీఎంయు ప్రతినిధులు,వై టి సి మేనేజర్ సుధీష్ ,మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్, ప్రొహిబిషన్ఎక్సైజ్ సిఐ, ఏజెన్సీ లోను అన్ని గ్రామాలకు సంబంధించిన సర్పంచులు, నూతనముగా ఎన్నిక కాబడిన పిసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ హేమ సుందర్‌కు ఇంటర్నేషనల్ పీస్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్

## వచ్చేనెల 9న హైదరాబాదులో ప్రధానం

విశాఖపట్నం, జనవరి 29 మనం న్యూస్: ఇంటర్నేషనల్ పీస్ యూనివర్శిటీ (గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ గుర్తింపు పొందిన సౌస్థ) విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమసుందరరావును జర్నలిజం సోషల్ సర్వీస్ రంగాల్లో గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసింది. విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంగా ఫిబ్రవరి – 09న హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో హేమసుందర్ అతిథులచే డాక్టర్ ఆఫ్ హానర్ అందుకోనున్నారు.



పాత్రికేయు నిగా మూడు దశాబ్దాల పాటు గాజువాక, విశాఖ నగరంలో అందించిన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా హేమ సుందర్ కు ఈ గౌరవం దక్కింది. గత ఏడాది డిసెంబర్ 15న విజయవాడలో పద్మభూషణ్ గుర్రం జాషువా, హోలీ మేరీ చారిటబుల్ ట్రస్ట్ జాయింట్ హానరరీ డాక్టరేట్ పొందగా వచ్చే నెల 9న హైదరాబాదు లో జరిగే ఇంటర్నేషనల్ పీస్ యూనివర్శిటీ స్నాతకోత్సవం లో హేమ సుందర్ డాక్టర్ ఆఫ్ హానర్ అందుకోనున్నారు.

# పర్యాటక అభివృద్ధి పేరుతో 1/70 చట్టం అడ్డమా?

## 1/70 చట్టం జోలికి వస్తే ఖబడ్దార్

## స్పీకర్ వ్యాఖ్యలు వెనుకకుతీసుకోవాలి

## ఆదివాసీ జేఏసీ డిమాండ్



దేవీపట్నం, జనవరి 29 మనం న్యూస్: విశాఖ వేదికగా నిర్వహించిన పెట్టుబడుదారుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయలఅయ్యన్నపాత్రుడు 1/70 చట్టంపై సడలింపులు చేయాలని చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనుకకు తీసుకోవాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వానికి ఆదివాసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల సమయంలో అరకులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పాలకొండ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు జీఓ నెంబర్.3 ను పునర్ధరించి ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని తక్షణమే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చేయాలని డిమాండ్ చేశారు.కానీ స్పీకర్ స్థాయిలో ఉండి రాజకీయాలలో అపార అనుభవం ఉండి ఆదివాసీల గుండె కాయల్లాంటి 1/70 చట్టంను సడలించాలని చేసిన వ్యాఖ్యలు చేయటం రాజ్యాంగ విరుద్ధం అన్నారు.స్పీకర్ వ్యాఖ్యలు వెనుకకు తీసుకోకపోతే రాష్ట్రం లో ఉన్న అదివాసులందరం ఏకమై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# చలి ఉత్సవానికి చురుగ్గా జరుగుతున్న ఏర్పాట్లు

అల్లూరి జిల్లా అరకు వ్యాలీ/పాడేరు జనవరి 29 మనం న్యూస్: చలి ఉత్సవం పర్యాటకులకు కను విందు చేయబోతోంది. ఆంధ్రా ఊటీ అరకులోయ కేంద్రంలో చలి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. చలి అరుకు ఉత్సవం 25 నిర్వహణకు ఏర్పాట్లు చురుగ్గా జరుతున్నాయి. ఈనెల 31, వచ్చేనెల 1,2 తేదీల లో అరకు వ్యాలీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో చలి అరకు ఉత్సవానికి అధికార యంత్రాం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అరకు వ్యాలీ అందాలు, గిరిజన ఆచార సాంప్రదాయాలను ప్రతిబింభించే విధంగా ఉత్సవం ఏర్పాటు చేస్తున్నారు. ప్యారా గ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్ మూడు రోజుల పాటు, రంగ వల్లులు ధింసా నృత్యం, వివిద గిరిజన నృత్యాలు ఏర్పాటు చేస్తున్నారు. పద్మాపురం గార్డెన్లో పూల ప్రదర్శన చేయడం జరుగుతుంది. వివిద రాష్ట్రాల నుండి గిరిజన కళాకారులు అరుకు ఉత్సవంలో పాల్గొంటారు. దేశ నలు మూలల నుండి గిరిజన కళాకారులు వస్తున్నారు.గిరిజన ఉత్పత్తులతో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. గిరిజన పుడ్ కోర్టు, బస్తర్ బ్యాండ్ ఏర్పాటు చేస్తున్నారు. గిరిజన ధింసా నృత్యం, గిరిజన ఫ్యాషన్ షో నిర్వహిస్తారు. పారాగ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్ ను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.అదేవిధంగా హెలీకాప్టర్లో విహరించడానికి ఏర్పాటు చేసారు. సందర్శకులకు ఎటువంటి అసౌకర్య కలగకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయి. బొర్రా జంక్షన్ నుండి డిగ్రీ కళాశాల మైదానం వరకు సైక్లింగ్ నిర్వహిస్తున్నారు. అరకు వ్యాలీ పట్టణంలో ఐదు కిలో మీటర్ల మారథాన్ రన్ నిర్వహిస్తారు. పర్యాటకులకు మూడు రోజులు పాటు మరపురాని తీపి జ్ఞాపకాన్ని మిగిల్చే విధంగా చలి అరకు ఉత్సావాన్ని నిర్వహిస్తున్నాము. పర్యాటకులను ఆకర్షించేలా అన్ని ఏర్పాటు చేస్తున్నాము. మూడు రోజుల పాటు వివిద కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలనిఅల్లూరి జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ తెలిపారు.



# 1/70 చట్టం సవరణ గూర్చి అసెంబ్లీ స్పీకర్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

## గిరిజన ఉద్యోగులసంఘం డిమాండ్

పాడేరు జనవరి 29 మనం న్యూస్: ఏపీ టూరిజం డెవలపమెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం లో ప్రాంతీయ పెట్టుబడి దారుల సదస్సులో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి 1/70 చట్టం సవరణ చేయడానికి స్టడి చేయాలని మాట్లాడ టాన్ని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. ఆ వాక్యాలను తిరిగి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సుధీర్ఘ కాలం చట్టసభల్లో అనుభవం ఉన్న ఆయన ఆదివాసీల గురించి హేళనగా మాట్లాడడం, వివక్ష కనబరచడం , ఆదివాసీల కు రక్షణ కచంగా ఉన్న 1/70చట్టం గూర్చి, దాని ప్రాధాన్యం గూర్చి తెలియ పోవడం చాలా దారుణం. షెడ్యూల్ ప్రాంతాల్లో 1/70చట్టం,పెస చట్టం పూర్తిస్థాయిలో అమలు కాక నిర్వీర్యం అవుతుంటే దాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సింది పోయి ఏకంగా చట్టాన్ని సవరణ చేయడ మంటే దీని కెనుక ఆదివాసీల హక్కులు నిర్వీర్యం చేయడానికి కుట్ర ఉండని బావిస్తున్నాం.

ఆదివాసీల హక్కుల జోలికి వస్తే సహించేది లేదని తెలియజేస్తున్నాం. అయ్యన పాత్రుడు వ్యాఖ్యలు గూర్చి కూటమి ప్రభుత్వం వెంటనే సమాధానం ఇచ్చి తమ వైఖరి చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం, ముఖి శేషాద్రి జిల్లా అద్యక్షులు, బోయపల్లి సింహాచలం ,ప్రధాన కార్యదర్శి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా తదితరులు పాల్గొన్నారు.

